# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

# కన్సల్టేటివ్ అసెస్మెంట్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

## మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ

## NFOCUS సర్వీస్ కోడ్‌లు

**కన్సల్టేటివ్ అసెస్మెంట్ సర్వీస్ - ఏజెన్సీ లేదా వ్యక్తిగతం** 7783

## సర్వీస్ నిర్వచనం

పాల్గొనేవ్యక్తి మరియు ఇతరుల భద్రతను నిర్ధారించడానికి, వారి ప్రస్తుత సేవలను నిర్వహించడంలో పాల్గొనే వ్యక్తికి సహాయం చేయడానికి, బిహేవియరల్ మద్ధతులను అభివృద్ధి చేయడం అమలు చేయడం కోసం కన్సల్టేటివ్ అసెస్మెంట్ అందించబడుతుంది. కన్సల్టేటివ్ అసెస్మెంట్ పాల్గొనేవారి స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. కన్సల్టేటివ్ అసెస్మెంట్‌లో ఇవి ఉంటాయి:

1. పాల్గొనే వ్యక్తి నివసిస్తున్న మరియు వ్యక్తిగతంగా లేదా టెలీహెల్త్ ద్వారా సర్వీసులను అందుకుంటున్న చోట అతనిని గమనించడం;
2. బిహేవియరల్ అసెస్మెంట్‌ను పూర్తి చేయడం;
    a. బిహేవియరల్ అసెస్మెంట్ నిర్దిష్ట సమస్యాత్మక ప్రవర్తనను; ప్రవర్తన యొక్క ఉద్దేశ్యం మరియు పనితీరును గుర్తిస్తుంది, సానుకూల భర్తీ ప్రవర్తనను గుర్తిస్తుంది, మరియు సమస్యాత్మక ప్రవర్తనను పరిష్కరించడానికి సిఫార్సులను చేస్తుంది.
    b. బిహేవియరల్ అసెస్మెంట్‌ను, సానుకూల భర్తీ ప్రవర్తనలను బోధించడానికి మరియు సమస్యాత్మక ప్రవర్తనలను తగ్గించడానికి సానుకూల ప్రవర్తన మద్ధతు ప్రణాళికను అభివృద్ధి చేయడంలో ఉపయోగిస్తారు.
3. సానుకూల ప్రవర్తన మద్ధతు ప్రణాళిక, భద్రత ప్రణాళిక, మరియు ఇతర మద్ధతులను అభివృద్ధి చేయడం;
4. ప్రవర్తన మద్ధతు ప్రణాళిక, భద్రత ప్రణాళిక, మరియు ఇతర మద్ధతుల పై శిక్షణను అందించడం;
5. పాల్గొనే వ్యక్తి ISP టీమ్‌కు సిఫార్సులను అందించడం; మరియు
6. ప్రవర్తన మద్ధతు ప్రణాళిక, భద్రత ప్రణాళిక, మరియు ఇతర మద్ధతులను అవసరం ప్రకారం అమలు చేయడం, మూల్యాంకనం చేయడం, మరియు సమీక్షించడం.

C. కన్సల్టేటివ్ అసెస్మెంట్ హాబిలిటేటివ్ సర్వీస్ కాదు, అయితే, ఇది హాబిలిటేటివ్ మద్ధతులను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

D. కన్సల్టేటివ్ అసెస్మెంట్‌లో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. కన్సల్టేటివ్ అసెస్మెంట్ మెడిక్ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.
2. 21 కంటే తక్కువ వయస్సు పాల్గొనేవారి కోసం ఈ సర్వీసు, మెడిక్ఎయిడ్ ద్వారా, ఎర్లీ మరియు పీరియాడిక్ స్క్రీనింగ్, డయాగ్నొస్టిక్, మరియు చికిత్సలో (EPSDT) భాగంగా లభిస్తుంది.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్లు అందరూ:

1. మెడిక్ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. కన్సల్టేటివ్ అసెస్మెంట్‌ను మెడిక్ఎయిడ్ DD ఏజెన్సీ ప్రొవైడర్, స్వతంత్ర ప్రొవైడర్, లేదా వెండర్ అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

   a. పాల్గొనేవారితో పని చేసే ఉద్యోగుల మరియు కాంట్రాక్టర్ల పర్యవేక్షణ మరియు నియామకం లేదా కాంట్రాక్ట్ కుదుర్చుకోవడం;
   b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
   c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
   d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
   e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
   f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

2. DD స్వతంత్ర ప్రొవైడర్ మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న వెండర్ లేదా వ్యక్తి అయ్యి ఉండాలి మరియు పాల్గొనేవారిచే నియమించబడాలి.

   a. తమ ప్రొవైడర్‌ను నియమించుకునే మరియు పర్యవేక్షించే బాధ్యత పాల్గొనేవారిది.

3. వెండర్ అంటే మెడిక్ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న ఒక కంపెనీ లేదా ఏజెన్సీ, కానీ DD ప్రొవైడర్‌గా సర్టిఫై చేయబడనిది.

C. కన్సల్టేటివ్ అసెస్మెంట్ స్వీయ-నిర్దేశం కావచ్చు.
D. పాల్గొనేవారి సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా, ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే ఒక పాల్గొనేవారి బంధువు కన్సల్టేటివ్ అసెస్మెంట్‌ను అందించవచ్చు.
E. బెహేవియరల్ అసెస్మెంట్తో పాటు కన్సల్టేటివ్ అసెస్మెంట్‌ను ఈ క్రింది వారు అందించాలి:

1. లైసెన్స్ కలిగిన స్వతంత్ర మానసిక వైద్య ప్రాక్టీషనర్ (LIMHP);
2. లైసెన్స్ కలిగిన సైకాలజిస్ట్; లేదా

3. సెప్టెంబర్ 1, 2024 నాటికి లైసెన్స్ పొందిన బోర్డ్-సర్టిఫైడ్ బిహేవియర్ అనలిస్ట్ (BCBA). వారి లైసెన్స్ పొందడానికి BCBAకు ఆ తేదీ నుండి 90 రోజుల సమయం ఉంటుంది. లైసెన్స్ పొందిన తరువాత, కన్సల్టేటివ్ అసెస్మెంట్‌ను పూర్తి చేయడానికి BCBAకు LIMHP లేదా లైసెన్స్ పొందిన సైకాలజిస్ట్ పర్యవేక్షణ అవసరం ఉండదు.

F. ప్రొవైడర్ లేదా వెండర్ సంవత్సరంలో కనీసం రెండు ISP టీమ్ సమావేశాలకు వ్యక్తిగతంగా కానీ, ఫోన్ ద్వారా కానీ, లేదా టెలీహెల్త్ ద్వారా కానీ హాజరు అవ్వాలి. టీమ్ సమావేశాలకు హాజరు అయిన సమయం కోసం ప్రొవైడర్ బిల్ చేయలేరు.

## ఫండింగ్ సమాచారం

A. కన్సల్టేటివ్ అసెస్మెంట్ ఖర్చు పాల్గొనే వ్యక్తి వార్షిక బడ్జెట్ నుండి చేయబడదు.
B. కన్సల్టేటివ్ అసెస్మెంట్ గంటల ప్రకారంగా రీయింబర్స్ చేయబడుతుంది.
C. DDD క్లినికల్ టీమ్ అదనపు సమయాన్ని ఆమోదిస్తే తప్ప ఈ సర్వీస్ నెలకి 10 గంటలకు పరిమితం అవుతుంది.
D. కన్సల్టేటివ్ అసెస్మెంట్ కోసం రేట్లలో ప్రొవైడర్ రవాణా మరియు వసతి ఖర్చులు చేర్చబడతాయి.
E. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.